MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 3-7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






# 'పుట్టగొడుగుల కాలం' వచ్చేసింది..!!

- సహజ సిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో ఔషధ గుణాలు ఎన్నో
- రోగాల నియంత్రణలో పుట్టగొడుగులది కీలక పాత్ర

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** పుట్టలపై గొడుగు ఆకారంలో మొలిచే పుట్టగొడుగుల కాలం వచ్చేసింది.. తొలకరి చినుకులు మొదలైన వెంటనే అందరికీ గుర్తుకొచ్చే పుట్టగొడుగులు తినడానికి అద్భుతంగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవిలా ఉండడం వాటి ప్రత్యేకత. ఔషధ గుణాలున్న పుట్టగొడుగులు ఉత్పత్తి చేసిన సారాన్ని పూర్వకాలం నుండి సంప్రదాయ ఔషధ తయారీల్లో వినియోగిస్తున్నారు. ఆందోళన, డిప్రెషన్‌లను నుంచి ఉపశమనం, రోగనిరోధక శక్తిని పెంచడానికి, శరీరంలోని కొవ్వు

3లో



# వనాల్లోని కోతులు'... జనాల్లోకి..!!

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుకాణాదారులు
- కోతుల నియంత్రణ చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులుద

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. మండలంలోని అన్నీ గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. ఇళ్లు, దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్లలోని ఆహార పదార్థాలు వస్తువులు చిందర వందర చేస్తున్నాయి. కిరాణ షాపులు, పండ్ల దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు

8లో

# ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే నా లక్ష్యం

**వనపర్తి క్రైం మిర్రర్ ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, నీటి, మురుగు కాలువలు, పెన్షన్ సమస్యల ఫోన్ కాల్స్ వచ్చాయి. ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే అధికారులకు త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడం కోసం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే ప్రభుత్వ తరుపున నా లక్ష్యమని పేర్కొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం లోనే పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు సోంత ఇంటి కల సహకారం నెరవేరుతుందని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పరిగి నియోజకవర్గ ఎంఎల్ఏ డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ కొత్తపల్లి గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు అందజేసి,ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా మంజూరు చేయిస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడంతో లబ్దిదారులు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు.మొదటి విడతలో ఇండ్లు రాని ప్రజలు ఎవరు కూడా నిరాశ పడవద్దని రెండవ విడతలో కూడా ఇందిరమ్మ ఇంటికి హర్హులు అయితే తప్పకుండా ప్రజా పభుత్వంలో ఇండ్లు మజురు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి.రాము, కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మన్యం, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య,సంటి యాదయ్య,శ్రీను,శ్రీశైలం,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పాల సీతలికరణ కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) 28 సంవత్సరాలు పూర్తి చేసుకొని 29 వ సంవత్సరంలో అడుగుపెటుతున్న సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.1997 జులై 01 నా కామ్రేడ్ వీరన్న నాయకత్వంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని, మా తండాలో మా రాజ్యం తండాలను గ్రామ పంచాయితీ లుగా ఎర్పాటు చెయ్యాలని పోరాటం ప్రారంభించింది ఎల్ హెచ్ పి ఎస్ సంఘం మారోజు వీరన్న సలహా సూచనలతో జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ గారి నాయకత్వంలో తండాలను గ్రామ పంచాయితీ లూగా సాధించుకుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 3000 లకు పై చిలుకు తండాలను గ్రామ పంచాయితీలను సాధించుకున్నామని అన్నారు. తండాలు గ్రామ పంచాయితీలతో పాటు గిరిజనులకు10% శాతం రిజర్వేషన్ కూడా గత కెసిఆర్ ప్రభుత్వం తో పోరాటం చేసి 10 శాతం రిజర్వేషన్ ను సాధించిన ఘనత ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్,రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, రాష్ట్రంలో ఉన్న ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలది అని అన్నారు. ఎల్ హెచ్ పి ఎస్ ద్వారానే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జయంతిని ఐచ్చిక సెలవు దినంగా సాధించడం జరిగింది. భవిష్యత్తులో తండాలను రెవెన్యూ గ్రామ పంచాయితీ లుగా, సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు, 10% శాతం రిజర్వేషన్ ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు లంబాడి హక్కుల పోరాట సమితి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో అందించిన హక్కుల ఆధారంగా రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేసి హక్కులను సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ప్రభుత్వం చేసిన కుల ఘనణలో లంబాడి గిరిజనుల జనాభాను వెంటనే బహిర్గతం చెయ్యాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్,జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్,జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, తెలంగాణ విద్యావంతలఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్,దళిత సంఘాల జిల్లా నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు దండు.వెంకట్, ఎల్ హెచ్ పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు.

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా:** కులకచర్ల మండలంలోని సాల్విడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ల్యాగల లాలు గారి చిన్న నాన్న అయిన ల్యాగల చిన్న హనుమయ్య మంగళవారం రాత్రి అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి,అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశారు.డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి 2500 రూపాయలు, కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ 5000 రూపాయలు అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అంజిలయ్య,ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య,మాజీ సర్పంచ్ రాములు,బాబు, శ్రీను,రాములు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,పుర్ర బాబు, దొమ్మ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమతు చేయించిన కుల్కచర్ల గ్రామం మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్, పెర్కంపల్లి బాలయ్య

**ప్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై వర్షపు నీరు పారడంతో వాహనాలు రాకపోకలకు రోడ్డు అధ్వానంగా మారింది.అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంకు వెళ్లే దారిలో ప్రజలకు వాహనాలకు ఇబ్బందిగా మారడంతో అది గమనించిన కుల్కచర్ల గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటేష్ పేర్కంపల్లి బాలయ్య, తన సొంత డబ్బులతో రోడ్డుపై మట్టిని పోయించి జెసిబితో సాప్ చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, చెంద్రయ్య,అల్లం వెంకటేష్, చాకలి బాలురాజ్, హనుమంతు,సోమ్లా, తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ షాక్ తో ఓ రైతు మృతి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగిలో పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి బావి మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్,కు గురై ఓ రైతు మృతి చెందిన ఘటన పరిగి మండలం ఎర్రగడ్డ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు ఎర్రగడ్డ పల్లి కాలనీకి చెందిన మహమ్మద్ తాజాదిన్,(63) అనే రైతు జూన్ 29 నాడు సాయంత్రం తన పొలానికి వెళ్లి బావి మోటారు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్,కు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పొలం దగ్గరికి వెళ్లి మహమ్మద్ తాజాదిన్,పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బిజెపి పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ సూచించారు.వికారాబాద్ జిల్లా,కుల్కచర్ల మండల, అల్లాపూర్ గ్రామంలో బుధవారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదన్న ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి నిధులతో స్థానిక నాయకులు సందని బిచ్చన్న బోరు వెయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమం వైపు నిరంతరం పనిచేస్తూ ప్రజా అవసరాలను తీరుస్తుందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదిస్తే గ్రామాల యొక్క అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.అల్లాపూర్ గ్రామంలో నీటి కొరత ఉన్నందున చొరవ తీసుకొని బోరు శాంక్షన్ చేసినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్,గాదె మల్లేష్ బీజేపీ నాయకులు వెంకటయ్య, వడ్డే మల్లేష్, ప్రశాంత్,శివ,బూత్ అధ్యక్షులు సంతోష్, గ్రామస్థులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద అభివృద్ధి చెందటమే రాజన్న ఆశయం

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో-కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూలై 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు దికొండ మమత- కృష్ణయ్య నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద కుటుంబాలకు తోడునీడగా నిలిచిందని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి ఇవ్వటమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రజాపాలనలో ప్రతి పేదవాడు అభివృద్ధి చెందటమే రాజన్న ఆశయం అని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ప్రజా పాలనలో సముచిత న్యాయం జరుగుతున్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ, రాస మల్ల యాదయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి రత్తి పెల్లి యాదయ్య, చిలువేరు నరసింహ, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్, భూపని బలరాం, చిలువేరు ( పాల) అంజయ్య, చిలువేరు శంకర్, ఎండి యూసుఫ్ ఖాన్, అంతటి స్వామి, రేవనపల్లి గోపాల్, మద్ది గాలయ్య మహేశ్వరం విగ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# 'పుట్టగొడుగుల కాలం' వచ్చేసింది..!!

శాతాన్ని తగ్గించడం, శరీరంలో షుగర్ నియంత్రణ, బీపీని తగ్గించడంతో పాటు క్యాన్సర్ నుంచి కోలుకునేందుకు ఇవి సహకరిస్తున్నాయని వైద్యుల నమ్మకం. పుట్టగొడుగులలో విటమిన్ డి, కాల్షియం మంచి మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. రసాయణాల వాడకం పెరిగిన ఈ కాలంలో పుట్టగొడుగులు పురుగు మందులు, ఇతర సూక్ష్మజీవుల భయం లేని ఆహారం గా సహజసిద్ధంగా లభిస్తాయి. దీని కారణంగా మంచి పుట్టగొడుగులు తినడం వల్ల ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ లేకుండా ఉంటుంది అని వైద్యులు సైతం సలహాలు ఇస్తూ ఉంటారు. పుట్టగొడుగులలోని పీచు జీర్ణక్రియను మెరుగుపరుచడంలో సహకరిస్తుంది. మలబద్ధకం, గ్యాస్ సమస్యల నియంత్రణలో పుట్టగొడుగులది కీలక పాత్ర. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పుట్టగొడుగులు శరీరానికి సరైన పోషణను అందిస్తాయి. పుట్టగొడుగుల వినియోగం ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అవి చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది వృద్ధాప్యం, చర్మం ముడతలు కనిపించకుండా చేస్తుంది.

# మ్యాన్‌హెూల్స్ మూతలు లేక పొంగిపోర్లుతున్న డ్రైనేజీలు

### అవస్తలు పడుతున్న ప్రయాణికులు, పాదాచారులు

**గండిపేట్(క్రైంమిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ఉన్న రాంచరణ్ ఆయిల్ మిల్ ప్రధాన రహదారి వద్ద డ్రైనేజీ మ్యాన్‌హెూల్ మూత లేకపోవడం, చెత్తతో నిండిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు ఏర్వ సరిత మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులే తాత్కాలికంగా ఒక కర్రను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మ్యాన్‌హెూల్ పూర్తిగా చెత్తాచెదారంతో మూసుకుపోవడం వల్ల డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోందని, దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణమే మ్యాన్‌హెూల్‌కు మూత ఏర్పాటు చేసి, చెత్తను తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.కావున అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కారం చెయ్యాలని ఆమె అధికారులను కోరారు.

# తోకల వెంకన్న భవనం కూల్చివేతకు నిరసనగా రాస్తారోకో, ధర్నా



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు చౌరస్తాలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్నకు చెందిన నిర్మాణ భవనాన్ని అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిఎస్ నాయకులు చౌరస్తాలో రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటల మనిషే గాని చేతల మనిషి కాదన్నారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకుల పైన కక్ష సాధింపులకు దిగితే సహించేది లేదన్నారు. చండూరు చౌరస్తాలో రోడ్డు విస్తరణలో ప్రమాణాలు పాటించలేదని ఇష్టానుసారంగా పనులు చేపట్టారని ఆరోపించారు. రోడ్డు విస్తరణ. ప్రధాన రహదారుల విస్తరణకు తనయంలోనే నిధులు కేటాయించినట్లు తెలిపారు. చండూరు రెవిన్యూ డివిజన్ గా కూడా తామే మార్చామన్నారు. కానీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి మీద ఉన్న సోయి అభివృద్ధి పైన లేదని ఎద్దేవా చేశారు. మాజీ ఎంపీపీ తోకల వెంకన్న మాట్లాడుతూ అనుమతులు లేవనే సాకుతో తన పైన కక్ష సాధింపుగానే అధికార పార్టీ నాయకులు తన నిర్మాణ భవనాన్ని కూల్చివేయించిందని ఆరోపించారు. హైకోర్టును ఆశ్రయిస్తానని ఇందుకు కారకులైన వారికి తగిన పర్యవసానం తప్పదని హెచ్చరించారు. రాస్తారోకోతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, గుర్రం వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్, ఇరిగి గురునాథం,తేలుకుంట్ల శేఖర్,జానయ్య, భూతరాజు వెంకన్న, పెండ్యాల గీత,సువర్ణ, ప్రసాద్, నల్ల లింగయ్య, నాగిళ్ల శంకర్,బొమ్మరు బోయిన రాజు, ఇరిగి రామకృష్ణ, దొంతరగోని వెంకన్న, శంకర్, యాదయ్య,శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ వెళ్లి విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి



**కోదాడ జులై 02 ( క్రైమ్ మిర్రర్):** వాకింగ్ కోసం ఉదయాన్నే వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ కు షాక్ గురై యువకుడు మృతి చెందాడు ఈ సంఘట కోదాడ పట్టణంలోనే ఉత్తమ పద్మావతి నగర్ లో బుధవారం చోటు చేసుకుంది స్థానిక కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనక నివాసం ఉంటున్న షేక్ సల్మాన్ (23 )రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సాయంత్రం ఉత్తమ్ పద్మావతి నగర్ ఎదురుగా సర్వీసు రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాస్తు కాలుజారి పక్కన ఉన్న ట్రాన్స్ఫర్ కు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడక్కడికి మృతి చెందినట్లుగా తెలిపారు మృతులు పట్టణంలోనే రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమ్మస్తాగా పనిచేస్తున్నాడు, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

### రావు రంగయ్య మెమోరియల్

**కోదాడ జులై 02 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో రావు రంగయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారుడు రావు రవీందర్ బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రావూరి రంగయ్య ట్రస్ట్ పేరుతో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు నాన్నగారు జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా సైదమ్మ, మరియు రావు రంగయ్య మనవరాలైన హైందవి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు చీలుకుంట్ల నాగరాజు నాగవరపు ఇదమ్మ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

■ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి

**చౌటుప్పల్, జూలై 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రవణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ పేరు పక్కన మాదిగ అని రాసి మాదిగల తో పాటు సబ్బండ పీడిత కులాల ఆత్మగౌరవ పతాక గా నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు గా ఎస్సీ రిజర్వేషన్ లను జనాభా ప్రాతిపదిక న పంచాలని ఉద్యమించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు చట్టబద్ధత సాధించి కోట్లది మాదిగల, ఉపకులాల జీవితాల్లో వెలుగులు విరాజిమ్మే ఫలితాలు ఇచ్చే గొప్ప భవిష్యత్ ను ప్రసాధించాడని అన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమిస్తూనే ఆరోగ్యశ్రీ సాధనలో, పెన్షన్ పెంపు పోరాటల్లో, సబ్బండ కులాల కు హక్కుల సాధన పోరాటాలకు దిక్సుచిగా నిలిచాడని భారత ప్రభుత్వం కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డు తో సత్కరించిందని అన్నారు. అలాగే




ఈనెల 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి మాదిగ పల్లెలో పండుగ వాతావరణలాగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, బోయ సంపత్, బోయ అరవింద్,తూర్పింటి వంశీ,బోయ వంశీ, అఖిల్, ప్రకాష్,బోయ సృజన్, ఆకాష్, బర్మం అభిలాష్, బరె సంపత్, తదితరులు పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిటి వరం

▭ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్

**రామడుగు, జూలై 02(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండలం అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ, జవ్వాజి హరీష్ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ,కోల రమేష్,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను, మైనారిటీ సెల్ ఆసిఫ్,తడగొండ హనుమంతు, డైరెక్టర్స్ స్వామి, బత్తిని అజయ్ గౌడ్, పొన్నాల సాయి కృష్ణ,రవీందర్,లక్ష్మణ్, వేణు, మనీష్, కనకయ్య, బాబు,వర్ధన్,రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన

▭ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నాడు వెలిమినేడు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సభ్యుడైనటువంటి సుర్వంటి ప్రతాపరెడ్డికి యూనియన్ సభ్యులందరూ కలిసి తమ వంతుగా 1,22,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అతని సతీమణికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు....

■ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

**భువనగిరి, జూలై 02(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు, గాయపడి పనిచేయని వారికి యాభై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో




నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు. నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

# డీటిఎఫ్ సభ్యత్వ నమోదు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయ సమస్యలపై డీటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని డీటి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రేపాక లింగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.లింగయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు



కల్పించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటిఎఫ్ నాయకులు బయ్య దేవేందర్,మండల అధ్యక్షులు ఇరుగు యాదగిరి,ప్రధాన కార్యదర్శి దామల్ల వెంకన్న,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ వై చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి చేయూతనందించిన తిరుమల రావు

**నూతనకల్ క్రైమ్ మిర్రర్:**మండల పరిధిలోని , యడవెల్లి గ్రామానికి చెందిన పిట్టల వీరయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబం పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం క్వింటా బియ్యాన్ని అందజేసి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏర్పుల నరేష్,మాజీ వార్డ్ మెంబర్ గాజుల ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న, ఏర్పుల వెంకన్న ,సంకి ప్రవీణ్, గాజుల సుదర్శన్ , గాజుల వీరస్వామి, బొమ్మరి మల్లయ్య, సంకి శ్రావణ్, పిట్టల ముత్తయ్య, గాజుల చిరంజీవి, బొడ్డు వీరయ్య, గాజుల విజయ్, బొప్పని ఎల్లయ్య, గాజుల అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలే పురేందర్ ని పరామర్శించిన

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూరం, జులై 02(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శ్% మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలె పురేందర్ తల్లి ఏలే అంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, సూర్య పెళ్లి సుందరయ్య, చిలువేరు అంజయ్య, భూపని బలరాం, రేవన పెళ్లి గోపాల్, గంజి రాములు, ఏలే ఉమా శంకర్, సూరపల్లి భాను, ఏలే సతీష్ తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ పామ్ సాగులో జిల్లా ఆదర్శంగా నిలవాలి

- రైతులకు స్థిర ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ పంట
- జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం
- అభివృద్ధి దిశగా ఆయిల్ పామ్ సాగు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఊరుకొండ):** ఆయిల్ పామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగులో నాగర్ కర్నూల్ జిల్లా ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు శ్రీకాంత్ కు చెందిన 10 ఎకరాల పొలంలో 500 ల మొక్కల ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై నారు. మాదారం గ్రామానికి చెందిన రైతు శ్రీకాంత్ తన 10 ఎకరాల పొలంలో 500 మొక్కలతో ఆయిల్ ఫామ్ వ్యవసాయ సాగుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా రైతు ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా అభినందించారు. మాదారం గ్రామంలో మరో రైతు కృష్ణారెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి క్రాప్ కట్టింగ్, అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి రైతు పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దిగుబడి బాగుంటుందని, గతంలోనే జిల్లాను సందర్శించి ధ్రువీకరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ, ఆయిల్ పామ్ పంటను పెంచే దిశగా రైతులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతు పొలంలో నాటిన ఆయిల్ పామ్ గెలలు, రానున్న నాల్గవ సంవత్సరం నుంచి 30 సంవత్సరాలవరకు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాలనుంచి ఆయిల్ దిగుమతి




చేసుకుంటుందన్నారు. ఆయిల్ పామ్ తోటలు అధికంగా వేయడంవలన ఆయిల్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయం లభించే అవకాశం ఉంది. రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి, జిల్లాలో మరింత దిగుబడిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 7 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగిందని, ఆయిల్ పామ్ తోటలను విస్తృతంగా పెంచడం ద్వారా మనమే అవసరమైన ఆయిల్ను ఉత్పత్తి చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో 60 వేల మంది రైతులు 10 ఎకరాల పొలం కలిగిన ఉన్నారని వారందరూ ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని, రైతు పంటల మార్పిడి పద్ధతిలో ఆయిల్ పామ్ ను చేర్చడం వల్ల వారికి స్థిరమైన ఆదాయం లభించవచ్చు అని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తాహసిల్దార్ యూసఫ్ అలీ, తదితరులు ఉన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

- సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్

**నారాయణపేట, ప్రతినిధి జులై 2(క్రైమ్ మిర్రర్):** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లో రద్దు చేయాలని కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉన్నదని ఈ సమ్మెలో ఆశ కార్యకర్తలందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్ రామ్ పిలుపునిచ్చారు. బుదవారం రోజు మద్దూరు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఆశా కార్యకర్తలతో కలిసి వైద్యాధికారి డాక్టర్ గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు ఆశాలకు ఫిక్స్ వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఆశా కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ఆశ వర్కర్లకు ఒకే పని పరిస్థితులను కల్పించాలన్నారు. జాబ్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. వేతనంతో



కూడుకున్న ప్రసూతి సెలవులు అమలు చేయాలన్నారు విధి నిర్వహణలో ఉన్న ఆశా కార్యకర్తలకు స్కూటర్ ఇవ్వాలని స్కూటర్కు పెట్రోల్ చార్జీలు అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు .సిఐటియు మద్దూరు మండల నాయకులు మహమ్మద్ ఆలీ మాట్లారు .సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఆశ యూనియన్ మద్దూరు మండల కమిటీ అధ్యక్షులు అమృతమ్మ,యాదమ్మ, మహేంద్ర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్స్ అందజేసిన అంతటి పారిజాత-నరసింహ గౌడ్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత-నరసింహ గౌడ్ జన్మదినం సందర్భంగా గ్రామం లో క్రీడ స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్ ఇప్పియడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలిమినేడు పి ఏ సి ఎస్ చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాటం సత్తయ్య దేశబోయిన మల్లేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు గోలి అరవింద్, అరూరి శివకుమార్ మరియు గ్రామ క్రీడాకారులు వడ్డేపల్లి ఉపేందర్,నూతనకంటి లింగస్వామి,నాగార్జున,చిన్నా, అరుణ్ , విక్కి,అజయ్, మనోజ్,మనీ ,శివశంకర్, స్వామి ,విష్ణు, నాని,రాజేష్, తదితరులు పాల్గొనడం జరిగింది



# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించిందేమీ లేదు

- తెలంగాణా రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో భ్రష్టుపట్టించారు
- ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించిందేమీ లేదని తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో భ్రష్టుపట్టించినారని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లాఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు అన్నారు.నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత తొందరగా భ్రష్ట పట్టిన ప్రభుత్వం తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వ్యవహరిస్తున్న ఈ జిల్లాకి వారు ఉద్ధరించింది కూడా ఏమి లేదన్నారు.కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత భక్త రామదాసు ప్రాజెక్ట్ ను రికార్డు టైమ్ లో మొదటగా పూర్తి చేశారు. 67లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించి 90% పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు కావలసిన నిధులు సమకూర్చి సత్వరమే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతులకు నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.గ్రామాలలో సర్పంచులు లేరు పారిశుధ్యం పడకేసింది. వర్షా కాలంలో ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడకుండా కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని మరియు నిధులు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి



కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఏదో యొక్క బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ గొడవ పెడితే కానీ కేబినెట్ మినిట్స్ ఇస్తామని ఒప్పుకున్నారు. మీడియా ముసుగులో కొంతమంది తెలంగాణ వ్యతిరేకులు కేసీఆర్ కుటుంబం పై పిచ్చి రాతలు రాస్తున్నారు. కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పిచ్చి పిచ్చి థంబ్నైల్స్ పెడుతూ విష ప్రచారం చేస్తున్న మీడియా ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాను.మీ టీఆర్పీ ల కోసం ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తే, మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు.ఈ మీడియా సమావేశంలో నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మండల నాయకులు నంబూరు సత్యనారాయణ కోటి సైదిరెడ్డి కోటి శ్రీనివాసరావు మరికంటి రేణుబాబు అనగాని నరసింహారావు వాజిద్ ఎలమంద తదితర నాయకులు పాల్గొన్నారు.



# మెదక్ ఎంపి రఘునందన్ రావుని పరామర్శించిన

- డాక్టర్ చినుకని శివప్రసాద్

**హైదరాబాద్, జూలై 02(క్రైమ్ మిర్రర్):**సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో శస్త్ర చికిత్స పొందుతున్న మెదక్ ఎంపి రఘునందన్ రావు ని పరామర్శించిన తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్. రఘునందన్ రావు ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారు త్వరగా కోలుకోవాలని హోమియో పతి మందులు ఇవ్వడం జరిగింది. వారితో పాటు తోకల శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ఘన స్వాగతం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో గల కనకదుర్గ అమ్మవారి దేవాలయం సెంటర్లో నల్లగొండ ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, ఎరుపుల పరమేష్ ,కోసనం అశోక్, దేశపాక రాజేష్, సల్ల రాజు, శ్రీకాంత్ చారి, కుక్కల మోహన్, కళ్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూలై 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాలలో బకెట్ క్లీనింగ్ చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సంభందిత అధికారులకు లిఖితపూర్వక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు బుధవారం స్పందించి డివిజన్ పరిధి కళ్యాణి నగర్ లో బకెట్ క్లీనింగ్ మెషిన్ తో పూడికతీత పనులు ప్రారంభించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వయంగా సందర్శించి జరుగుతున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జె.చంద్రపాల్, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి, యం.సుధాకర్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు చిట్యాల మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాసులను బుధవారం నాడు యూనియన్ బాధ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె నోటీసు ను అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నర్సింహా, నాయకులు జడల నర్సింహా,జిట్ట నరేష్, బాకీ అండాలు,పులిగిళ్ళ పద్మ,జనపాల జ్యోతి, శోభ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఐటీ మినిస్టర్ మరియు రంగా రెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీధర్ బాబుని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్ రెడ్డి - (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగ

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 02 (క్రైమ్ మిర్రర్) :** అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. జులై 4వ తారీఖున స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద జరిగే వంగవీటి మోహన్ రంగా జయంతి కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాపు సంఘం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భరత్ కుమార్, రంగమోహన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గంధం రాజు, పృథ్వీ, పున్నారావు, పాపారాయుడు, పి ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# సిఎం సహాయనిది పేదలకు వరం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గుండు చెన్నకేశవులు అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వెంటనే రెండు లక్షల యాభై వేల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఎమ్మెల్యే శంకర్ కు బాధిత కుటుంబ సభ్యులతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పదవి విరమణ పొందిన ఉద్యోగులకు బిజెపి నేతల సన్మానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ 1అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, విశ్వహిందు పరిషత్ జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి రిటైర్మెంట్ సందర్భంగా మీర్పేట్ లోని వారి నివాసంలో కలిసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియచేసిన మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు అందేల శ్రీరాములు యాదవ్ మరియు మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి 2.అధ్యక్షులు తులసి ముకేశ్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బడంగ్పేట్ మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, భీమ్ రాజు, ఇంద్రావతి రవి నాయక్, కిషోర్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్థూల ప్రభాకర్, దేవేందర్, దామోదర్ రెడ్డి, విక్కీ సాగర్, లత శ్రీ కాసోజు అర్పితా చారి, నరసింహ నాగేష్ రవీందర్ రెడ్డి ప్రదీప్ సాయి అంజిరెడ్డి బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో



సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ.... ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి. క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలి

**అధికారులకు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ సూచన**

**కూకట్ పల్లి, జూలై 02 (క్రైమ్ మిర్రర్) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో రోడ్డు పైన వరదనీరు చేరి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సమస్యను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు మీద నిలిచిన వర్షం నీరును వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సీసీ రోడ్డు మంజూరై ఉంది కాబట్టి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూడికతీత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూలై 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాలలో బకెట్ క్లీనింగ్ చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సంభందిత అధికారులకు లిఖితపూర్వక విజ్ఞపి చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు బుధవారం స్పందించి డివిజన్ పరిధి కళ్యాణి నగర్ లో బకెట్ క్లీనింగ్ మెషిన్ తో పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వయంగా సందర్శించి జరుగుతున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జె.చంద్రపాల్, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి, యం.సుధాకర్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రాయెల్, పాలస్తీనా దేవుని కొరకు జరిగే యుద్ధంలో దేవుడెక్కడ..!

**సంస్థాన్ నారాయణపురం, జూలై 02(క్రైమ్ మిర్రర్):** తల్లి ఒడిలో కథలు వినాల్సిన చోట బాంబుల శబ్దాలు పాటలుగా వినిపిస్తున్నాయి. శాంతి కావాలన్నా పాలస్తీనా ప్రజలకు బైబిల్,ఖురాన్ పుస్తకాల్లో చోటే లేకుండాపోయింది. మా కన్నీటికి మూలాలు పాలన సూత్రాల్లో ఉన్నాయా, మత గ్రంథాల్లో ఉన్నాయా ఎప్పటికైనా తెలిసేనా ? పసిపిల్లలకు వారి శత్రువు ఎవరో తెలియదు వారు చేసిన పాపమేమిటో అసలే తెలియదు మతం మూఢత్వం నాయకుల మూలంగా ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. పాలస్తీనా నేల మట్టిలో మానవ విలువలు మాయమయ్యాయి. ఇజ్రాయిల్ మతోన్మాద నియంత పోకడలతో లాభాల కోసం ఆయుధాలను తయారుచేసిన అమెరికోని పాపమే ఈ యుద్ధం. ప్రపంచ శాంతి అనేది సామ్రాజ్యవాద దేశాల మాయాజాల పదాలు. ఎందుకు ఒక మతం అంత క్రూరంగా మరొక మతాన్ని అణచివేస్తుంది.! ఇస్రాయెల్ దురాంకాంరంతో బాంబులు వేస్తున్నది పాలస్తీనా ప్రజల పైన కాదు,, తమ ఆయుధాల బలం ప్రపంచ దేశాలకు చాటి చెప్పడానికి. ప్రపంచపు రేపటి పిల్లలు చదవాల్సిన పాఠాలు, మత అహంకారంతో ఆధిపత్యపు దేశాలు చేసే యుద్ధాల చరిత్ర. రేపటి ప్రపంచపు పౌరుల చదువులో లెక్కల పుస్తకాలుండవు, యుద్ధాలలో తమ వారిని కోల్పోయిన శవాలతో రాత్రులు గడిపిన రోజుల లెక్కలే ఉంటాయి. దేవుడున్నంత వరకు, సరుకుల సమాజం ఉన్నంత వరకు,డబ్బు చలామణిలో ఉన్నంతవరకు,పోలీసు వ్యవస్థ రద్దేయ్యే వరకు దేశాల మధ్య సరిహద్దులు ఉన్నంత వరకు అణిచివేతలుంటాయి. ఇస్రాయెల్, పాలస్తీనా దేవుని కొరకు జరిగే యుద్ధంలో దేవుడెక్కడ,దేవుడెక్కడ.! దేవుడు ఎంతటి ప్రమాదకారి.! దేవుడు ఎంతటి ప్రమాదకారి.! గుండమల్ల సత్యనారాయణ 8919998619

**జులై 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ భారీ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి.** - **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# వనాల్లోని కోతులు'...జనాల్లోకి..!!

చేసుకుంటున్నారు. కోతుల బెడదతో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. ఆరు బయట ఎండబెట్టిన పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలనూ కోతులు వదలడం లేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి, ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను, పంటలనూ కోతులు వదలకుండా ధ్వంసం చేస్తున్నాయి. కోతుల బెడద రోజు రోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం జులై 02:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సామాజిక కార్యకర్తను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బుధవారం నాడు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా నూతనంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా వెంకట్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి వారు మాట్లాడుతూ మా సొంత మండలం పక్క గ్రామమైన వెంకట్ గౌడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజలకు తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా పత్రిక రంగంలో కూడ తన సేవలను కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు.

